క్లుప్తంగా

పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలని వినతి

జూలూరుపాడు: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)ను అప్‌గ్రేడ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు, జీఎస్‌ఆర్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావును కోరారు. శనివారం ఇక్కడకు వచ్చిన ఆయనను న్యూడెమోక్రసీ నాయకులు గోపాల్‌రావు కలిసి మాట్లాడుతూ పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. కాగా, మండలంలోని వెంగన్నపాలెంకు చెందిన జర్నలిస్ట్ పుల్లారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను గడల శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రోకటి సురేష్, వేల్పుల నరసింహారావు, బాపట్ల మురళి, నాగచంద్ర, ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

టేకులపల్లి: మండలంలోని సంపత్ నగర్ హాస్టల్ కాలనీలో ఇరవై రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, నాయకులు ఎట్టి నరసింహారావు, గుగులోత్ రామచందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సంపత్‌నగర్‌లో ఖాళీ బిందెలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వజ్జ నాగమణి, రాచకొండ భూషమ్మ, మలికంటి ముత్తమ్మ, మలికంటి విజయ కుమారి, వజ్జా సరోజన పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం

టేకులపల్లి: మండల కేంద్రంలో ఆదివారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్టు పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు భారీ ఊరేగింపు ఉంటుందని, ఆ తరువాత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఖాళీ మైదానంలో ఆత్మీయ సమ్మేళనం సభ జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని పంచాయతీలకు చెందిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికంగా తరలి రావాలని కోరారు.

రేపటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

టేకులపల్లి: రేపటి ఉంచి 17 వరకు సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ కె.వీరబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ, యువకులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చని, అథ్లెటిక్స్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ ఆటలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి వారు తమ ఆధార్ కార్డు తీసుకుని ఈనెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలకల్లా తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు పీఈటీ నరేష్ ఫోన్ నెంబర్ 9951274678కు ఫోన్ చేసి తెలుసుకోవాలని పేర్కొన్నారు. టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభమయ్యే పోటీలకు మండలంలోని ప్రజాప్రతినిధులందరూ హాజరు కావాలని కోరారు.

చోరీ ఘటనపై కేసు నమోదు

పాల్వంచరూరల్: పట్టపగలు ఇంట్లో ఎవరులేని సమయంలో గుర్తుతెలియని దొంగలు చోరీ చేసిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలోని 7వ వీధిలో నివాసం ఉంటున్న ఫారెస్ట్ ఆఫీసులో అటెండర్‌గా పనిచేస్తున్న భూక్యా సరోజినీ ఇంటికి తాళంవేసి శుక్రవారం డ్యూటీకి వెళ్లింది. తిరిగి వచ్చి చూసే సరికి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.20 వేల నగదు, రూ.53వేల విలువగల బంగారం, వెండి వస్తువులు చోరీకి గురైనట్టు గుర్తించింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

నాణ్యతతో రోడ్డు వేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

సుజాతనగర్: భద్రాచలం రోడ్ టూ సత్తుపల్లి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా చేపట్టిన నాలుగు లైన్ల రహదారిని నాణ్యతతో నిర్మించాలంటూ వేపలగడ్డ గ్రామస్తులు శనివారం రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుమ్ముధూళితో ఇబ్బందులు పడుతున్నామని, కోట్లు వెచ్చించి నిర్మించే రోడ్డుకు చెరువు మట్టి ఉపయోగించడం సరికాదని, నాణ్యతతో పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

చలువ నేస్తాలు!

వేసవితాపం తీరుస్తున్న సీజనల్ పండ్లు, జ్యూస్‌లు

- జోరుగా పుచ్చ, మామిడి, తాటిముంజల అమ్మకాలు
- చిరువ్యాపారులకు జీవనోపాధి

సండే స్పెషల్



మామిడిపండ్లు..



తాటి ముంజల అమ్మకాలు..



రోడ్డు పక్కన పందిరిలో పండ్లు అమ్ముతున్న చిరు వ్యాపారులు

కొత్తగూడెంటౌన్: ఒక వైపు ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. కానీ ఈ మండుతున్న ఎండల్లో ప్రజలకు వేసవి తాపం తీర్చే చలువ ఔషధాలుగా మామిడి పండ్లు, తాటిముంజలు, పుచ్చకాయలు తదితర సీజనల్ పండ్లు, జ్యూస్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని పలు ఏరియాల్లో రహదారికి ఇరువైపుల చిరు వ్యాపారులు చెట్ల నీడన, చిన్న పందిళ్లలో పండ్ల షాపులు, జ్యూస్ పాయింట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇతర ప్రాంతాల నుండి పండ్ల లోడ్‌లను ఆటోల్లోనూ, ట్రాలీల్లోనూ తీసుకువచ్చి చెట్టు కింద, రోడ్డు పక్కన అమ్మకాలు జరుపుతున్నారు. ఎండలు పెరుగుతుండటంతో ప్రజలు సైతం వారి దాహార్తి, ఎండ వేడి నుంచి ఉపసమనం పొందడానికి ఈ చిరు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు.

యమజోరుగా అమ్మకాలు..

మామిడి పండ్లు డజన్ రూ.200 నుండి 300 వరకు ధర ఉండగా, తాటి ముంజలు డజన్ రూ.50 నుండి రూ.70 వరకు ధర పలుకుతోంది. పుచ్చకాయలు సైజును బట్టి అమ్ముతుండగా కర్బూజ రూ.40, 60, 80లలో దొరుకుతుంది. పైన్ ఆపిల్ ధరలు రూ.80, 100 120ల్లో లభిస్తున్నాయి. కొబ్బరిబొండాలు రూ.25, 40 లలో అమ్మకాలు చేస్తున్నారు. జ్యూస్‌లు మ్యాంగో, మజ్జిగ, లస్సీ, నిమ్మరసం, చెరుకురసం, పైన్ ఆపిల్, యాపిల్, కర్బూజ, రస్నా, మిక్స్‌డ్ జ్యూస్, లు బయట చిరువ్యాపారుల వద్ద రూ.10, 20, 40 ధరలలో లభిస్తుండగా ప్రజలు ఎవరి బడ్జెట్‌ను బట్టి వారు కొనుగోలు చేసి పండ్లను తింటూ, చల్లని పానీయాలను తాగి సేదతీరుతున్నారు.

చిరు వ్యాపారులకు ఆదాయం..

మండే ఎండలతో చిరు వ్యాపారులకు ఆదాయం పెరిగింది. రహదారికి ఇరువైపుల ఉదయం నుండి రాత్రి వరకు అమ్మకాలు చేస్తూ జీవనోపాధిని పొందుతున్నారు. ఒక్కొక్కరు రూ.800ల నుండి రూ.3,000 వేల వరకు సంపాదిస్తూ ఎండకాలంలో ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకుని సంపాదిస్తున్నారు. ఒక వైపు ఎండలు ఇబ్బంది పెడుతున్నా పెరుగుతున్న గిరాకీ, కుటుంబ పోషణ దృష్ట్యా వ్యాపారం తప్పదంటున్నారు.

తాటిముంజలతో ఉపాధి



మాది బొమ్మనపల్లి కొన్ని సంవత్సరాలుగా ప్రతీ ఎండకాలం ఇక్కడికి వచ్చి తాటి ముంజలను అమ్ముకుంటాను. ఎంత ఎండలు మండినా అమ్మకాలు చేయడం మాకు తప్పదు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురుగా రోడ్డు పక్కన అమ్మకాలు చేస్తూంటాను. తాటి ముంజలు డజన్ రూ.50 లకు అమ్ముతాను. ఉదయం నుండి సాయంకాలం వరకు అమ్మకాలు చేసి రోజుకి రూ.600 వరకు సంపాదిస్తాను. ఎండాకాలంలో తాటి ముంజలే జీవనోపాధిగా మారింది.

– హతిరాం, బొమ్మనపల్లి, కొత్తగూడెం

ఆంధ్రా నుంచి వచ్చి అమ్మకాలు



మాది తిరువూరు దగ్గర కొండూరు ప్రతీ ఏడాది ఎండాకాలం వచ్చిందంటే కొత్తగూడెం హెడ్ ఆఫీస్ దగ్గర్లోని సింగరేణి ఉమెన్స్ కాలేజీ ముందు రోడ్డు పక్కన మామిడి కాయలను అమ్మకాలు చేస్తుంటాను. ఇక్కడ మామిడి కాయలను సైజును బట్టి రకాలను బట్టి అమ్మకాలు చేస్తుంటాం. ఇక్కడ ఉదయం నుండి సాయంకాలం వరకు రూ.5 నుండి 8 వేల వరకు అమ్మకాలు చేయగా ఖర్చులు పోగా మాకు, రూ.1,500 నుంచి 3 వేల వరకు మిగులుతుంది.

– మురళీ, కొండూరు, తిరువూరు

నేడు హనుమాన్ రథయాత్ర

కొత్తగూడెంటౌన్: హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ఆదివారం నిర్వహించనున్న హనుమాన్ మహా రథయాత్రను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీ హనుమాన్ సేనా సభ్యులు మహేష్‌జాజు, మెరుగు చింతేశ్వర్, డీవీపీ యాదవ్‌లు భక్తులకు పిలుపునిచ్చారు. శనివారం కొత్తగూడెంలో శ్రీహనుమాన్ సేవా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడగా కోదూరి నగేష్, సందీప్, కౌశిక్, సాయి, ఈశ్వర్, మనీష్ రవి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని శ్రీవిజయ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం (గణేష్‌టెంపుల్)లో శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు 13, 14, 15వ తేదీల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ కె.సులోచన ఒక ప్రకటనలో తెలిపారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



మంత్రితో ఎమ్మెల్యే హరిప్రియ, నాయకులు

ఇల్లెందు: రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతీ రాథోడ్‌ను ఎమ్మెల్యే హరిప్రియ శనివారం మహబూబాబాద్‌లోని ఆమె క్యాంపు కార్యాలయంలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి ఈ నెల 19న గార్లలో జరుగే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని కోరారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నేతలు లింగాల ఉమేష్, పానుగంటి రాధాకృష్ణ, శీలంశెట్టి రమేష్, రాములు, వెంకటేష్‌లు ఉన్నారు.

రాష్ట్రంలోనూ అధికారంలోకి వస్తాం..



మాట్లాడుతున్న పోట్ల నాగేశ్వరరావు

కొత్తగూడెంరూరల్: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న మోదీకి కర్ణాటక రాష్ట్రంలో ఓటమి జరిగిందని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బిజెపీ ప్రజలకు అంతుచిక్కని రాజకీయం చేస్తుందని, ఇందులో భాగంగానే కర్ణాటక రాష్ట్రంలో జెడీఎస్ పార్టీకి బీఆర్ఎస్‌పార్టీ మద్దతు తెలిపి, ఆర్థికంగా వనరులు సమకూర్చిందన్నారు. ధరలు పెంచటం వల్ల సామాన్యులపై భారం పడిందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ అంతర్గతంగా ఒక్కటేనని, పైకి మాత్రము ఇక్కరిపై మరొక్కరు ఆరోపణలు చేసుకుంటారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ఫలితమే కర్ణాటకలో విజయమన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్, టీపీసీసీ నెంబర్ జెబిశౌరీ, నాయకులు మహ్మద్ గౌస్, అల్లాడి నర్సింహరావు, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, ఎంపీటీసీ కసనబోయిన భద్రం, అజ్మీరా సురేష్, కాపా శ్రీనివాస్‌రావు, జములి రాజశేఖర్, గిరి ప్రసాద్, మహ్మద్ దావుద్, మనోజ్, బాదవత్ కోటేష్, ఏలూరి రాందాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వర కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

జూలూరుపాడు: మండలంలోని గుండెపుడి గ్రామంలో లింగాల గుట్టపై ఉన్న శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఆలయ పూజారి తేరాల వెంకట హనుమత్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తూము కోటయ్య, సభ్యులు జవ్వాజి శ్రీనివాసరావు, కంచర్ల సూర్యప్రకాష్, వేల్పుల గోపాలక్రిష్ణ, గాదె కృష్ణయ్య, చింతకాయల శ్రీనివాసరావు, కల్యాణపు నరేష్, వెంకటేశ్వర్లు, సుధాకర్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

సినిమా పోస్టర్లు ఆవిష్కరణ

పాల్వంచ: ఈనెల 15న తెలుగు రాష్ట్రాల్లో విడుదలవుతున్న గండికోట రహస్యం చిత్రాన్ని విజయవంతం చేయాలని చిత్ర నిర్మాత సాధనాల రాజమణి అన్నారు. శనివారం స్థానిక శాంతి థియేటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాజమణి మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగుళూరుకు చెందిన నటీనటులు నటించారని, ముఖ్యంగా కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలకు చెందిన కళాకారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో హీరో పాదిల సత్య, విలన్ రసూల్ నాయక్, నటులు శ్రీపాద సత్యనారాయణ, షమి, సుమంత్, కృష్ణ, మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



ఇల్లెందురూరల్: దీక్షలో వీఏఓలు, నాయకులు



టేకులపల్లిలో..

టేకులపల్లి: రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ వీఓఏలు తమ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు డి.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం టేకులపల్లిలోని వీఓఏల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం వీరి సమస్యలను పరిష్కరించకుండా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎట్టి నరసింహారావు. గుగులోతు రామచందర్, ధరావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

ఇల్లెందురూరల్: వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మెను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నాయకుడు అబ్దుల్ నబి మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వీఓఏలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. నవ్య, పాపారావు, వసంతరావు, సురేష్, ప్రతాప్, సుల్తానా, లీలావతి, బేబి, రమ, వెంకటలక్ష్మి, నిర్మల, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సదస్సును జయప్రదం చేద్దాం..



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: ఈనెల 21న విశాఖపట్టణంలో నిర్వహిస్తున్న అఖిల భారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని ఆదివాసీ ఫోరం కన్వీనర్ సూర్నపాక నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని మిట్టపల్లి గ్రామంలో సదస్సు ప్రచార పోస్టర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా ఆర్థిక దోపిడీ, సామాజిక అణచివేతకు, అభివృద్ధికి ఆమడదూరంగా ఆదివాసీలను నిలిపివేశారని, పేదరికం, వెనుకబాటుతనానికి గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల చర్యలను, ఆదివాసీల అణచివేతను వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న సదస్సుకు ఆదివాసీలు తరలిరావాలని కోరారు.

జేపీఎస్‌ల సమ్మెకు మద్దతు

చుంచుపల్లి: సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో వెంటనే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర నాయకులు బి.రాజు, జి.హరిలాల్, ఎం.రామాచారి డిమాండ్ చేశారు. శనివారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అణచివేత ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జేపీఎస్‌ల ఈ కార్యక్రమంలో జేపీఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.



సమ్మెకు మద్దతు తెలుపుతున్న నాయకులు

జేపీఎస్ సోనీది ప్రభుత్వ హత్యే..



మాట్లాడుతున్న కామేష్

కొత్తగూడెంఅర్బన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శి బైరీ సోనీది ముమ్మాటికీ తెలంగాణ సర్కారు చేసిన హత్యే అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేర్రా కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బైరి సోని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొత్తగూడెంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... జేపీఎస్‌ల డిమాండ్లను పరిష్కరించకపోగా వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారన్నారు. 10 వేల మంది జేపీఎస్‌ల జీవితాలతో ప్రభుత్వం అక్కస్సుతో, కక్ష సాధింపు చర్యలతో వ్యవరించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. సోనీ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లిఖార్జునరావు, చెనిగరపు నిరంజన్, సాయి, తాటిపాముల హరికృష్ణ, రాయరాకుల జగదీష్, శారద, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సహనంతోనే శాంతి

ఇల్లెందు: ప్రతీ వ్యక్తికి సహనం, ఓపికతో మెలిగితే శాంతి సౌభాగ్యం లభిస్తుందని సీఎస్ఐ డోర్నకల్ అధ్యక్ష మండలం 9వ పీఠాధిపతులు బిషప్ డా.కె పద్మారావు, విజయకుమారీ అన్నారు. శనివారం ఇల్లెందులోని సీఎస్ఐ మిషన్ స్కూల్ గ్రౌండ్‌లో ఉజ్జీవ సువార్త సభల్లో వారు పాల్గొని ప్రసంగించారు. సభల కన్వీనర్ అగస్టీన్ ప్రేమ్‌రాజ్, ఏసురత్నం, చైర్మన్ ఫ్రాంక్లీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠ మహోత్సవం

పాల్వంచ: పట్టణ పరిధిలోని కరకవాగు నందు నూతనంగా నిర్మించిన దేవాలయంలో శనివారం శ్రీ పెద్దమ్మతల్లి, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యాక్రమం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ వేల్పుల వీరస్వామి సిద్ధాంతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు భట్టు సురేశ్, భట్టు లచ్చిరాం, భట్టు మురళీ, లక్ష్మణ్, వినోద్, బొందిలి రాంబాబు, కోటి, పాషా, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

ఇల్లెందురూరల్: మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ చెన్నంగులగడ్డ గ్రామంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్ధిదారుడు ఈసం రాంబాబుకు ఎంపీటీసీ పూనెం లింగమ్మ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడగా ఉపసర్పంచ్ జోగ శేషగిరి, పెసా ఉపాధ్యక్షుడు సోలెం జనార్దన్, నాయకులు భూక్య సురేష్, అలెం సారయ్య, భూక్య నాగరాజు, లక్ష్మినారాయణ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



పాల్వంచ: మాట్లాడుతున్న ఎడవల్లి కృష్ణ

ఇల్లెందు: కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఇల్లెందు పట్టణంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డానియేల్, సైదులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు చీమల వెంకటేశ్వర్లు, సుదర్శన్ కోరీ, జాఫర్, ఐజాక్, సైదామియా, శంకర్, మసూద్, లింగంపల్లి శ్రీనివాస్, వాసుదేవ్, జీవీ భద్రం, ఈశ్వర్‌గౌడ్, జీవీ భద్రం, జగన్నాథం, వెంకటనారాయణ, అన్వర్, స్వరూప, నిర్మల, సుమిత్ కోరీ, వర్మ, డాక్టర్ జి. రవి, బానాల శ్రీనివాస్, తిరుమల్, కృష్ణ, గోపాల్, కమల, ఆనంద్, అరవింద్‌స్వామి, ఇబ్రహీం, సూరజ్, వర్మ, ఖాదర్, సత్యనారాయణ, రవి, లక్ష్మణ్, నరేష్, ఖాసీం, రంజాన్ , జీవీ భద్రం, ఎట్టి హరికృష్ణ, పులి సైదులు, పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంపై ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొండూరి చిన్నా హర్షం వ్యక్తం చేశారు. రానున్న కాలం కాంగ్రెస్‌దేనన్నారు.

పాల్వంచ: కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీనిర్వహించి కేకును కట్ చేసి పంపిణీ చేశారు. నాయకులు నూకల రంగారావు,ఎస్ఏ.జలీల్,కొండం వెంకన్న గౌడ్, సోమయ్య, గద్దల రమేష్, పైడిపల్లి మనోహర్, వీరయ్యచౌదరి, రాములునాయక్, వాసపాకుల రాంబాబు, శ్రీను పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బొడ్డు కృష్ణయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు స్వీట్లు పంపిణీ చేసుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లకావత్ లచ్చు నాయక్, తాళ్లూరి అచ్చయ్య, మందా బాబు, చాపలమడుగు నరసింహారావు, కట్రం ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు మాళోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో రంగులు చల్లుకొని, స్వీట్లు తినిపించుకున్నారు. నాయకులు నున్నా కృష్ణయ్య, కొల్లిపాక వెంకటేశ్వర్లు, వాంకుడోత్ కిషన్ నాయక్, బానోత్ నవీన్ రాథోడ్, గోసు రామారావు, గుగులోత్ మోహన్, పెంటికల రవి, బాదావత్ సామ్యా, తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భూక్య దేవానాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాణసంచా కాలార్చారు. ఆట పాటలతో సందడి చేశారు. భూక్య ధశ్‌సింగ్‌నాయక్, భూక్య చంద్రకళ, భూక్య రవీందర్‌సింగ్, దంతోజు నవీన్, రాసమల్ల నర్సయ్య, బెల్లం ప్రకాశ్, ప్రసాద్, లవ్‌కుమార్, ధర్మా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత లక్కినేని సురేందర్‌రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆట పాటలతో సంబురాలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఊకె రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్ ఉల్లోజు ఉదయ్, గుడిపూడి సత్యనారాయణ, నాగేంద్రబాబు, విజయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందులో..



జూలూరుపాడులో..



టేకులపల్లిలో..



అటెన్షన్ ప్లీజ్

మందుబాబులకు అడ్డాగా సబ్ సెంటర్



అధికారుల నిర్లక్ష్యం కారణంగా టేకులపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం(సబ్ సెంటర్) మందుబాబులకు అడ్డాగా మారింది. ఈ కేంద్రం పూర్తయి ఏడాది కావస్తున్నా నేటికీ వైద్య శాఖకు అప్పగించలేదు. ఇంకా విద్యుత్, నీటి సరఫరా ఇవ్వాల్సి ఉంది. ప్రారంభం కాకముందే పగుళ్లు కూడా రావడం గమనార్హం. వినియోగంలో లేకపోవడంతో మందుబాబులు ఈ ప్రాంతంలో మద్యం సేవిస్తున్నారు. తాగిన బాటిళ్లు అక్కడే పగులకొట్టి వెళ్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో అన్నీ ఏర్పాటు చేసి, ప్రహరీ కూడా నిర్మించి ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. - టేకులపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : సలార్, ఏఈ, ఐటీడీఏ, టేకులపల్లి
సెల్ నంబర్ : 9701619970